# నేను విన్న ఆకాశవాణి (నాటికా) కార్యక్రమాలు

రచన :- రోహిణి

జూన్ 3 రాత్రి విజయవాడ కేంద్రం వింజమూరి శివరామారావుగారు వ్రాసిన శంఖారావం ప్రసారం చేసింది. హరిహరరాయలు బుక్కరాయలు ఇస్లాం మతం అవలంబిస్తామని తుగ్లక్‌గారికి మాటఇచ్చి చెరనుండి విముక్తులై కంప్లీదాకా శ్రీవారి సేనలను నడుపుకొచ్చి కారణాంతరాలచేత అక్కడో (ఆంధ్ర) సామ్రాజ్యం ప్రతిష్ఠించినట్లు చెబుతుంటే నాటిక చరిత్రలో హరిహరరాయలు ఇలాచేసినా చెయ్యకపోయినా నాటకంలో కథానాయకుణ్ణి ఇలా చిత్రించడం బాగుగాలేదు అంచేత (తాను నిజం అనుకున్న చరిత్ర అందరికీ చెప్పాలనే ఆసక్తి అంతగా రేడియో వారికి వున్నప్పుడు ఇలాటివన్నీ ఏచరిత్రపాఠాల శీర్షికలోనో చెప్పించటం మంచిది. మంచికో చెడ్డకో ఓ బాసచేసి దాన్ని నిలబెట్టుకోలేనివారు ఉత్తమ పురుషులుగా ఎప్పుడోగాని ఎన్నబడరు. వారో మంచిరాజ్యం స్థాపించటంకూడా అంతమాత్రపుదే నాటిక నిర్వహణ ప్రసారం బాగుంది.

జూన్ 7 రాత్రి హైదరాబాద్ కేంద్రం శ్రీ సత్యం, శంకరమంచి వ్రాసిన దనం మాకొద్దా? అనే నాటిక ప్రసారం చేసింది. రచన బాగుంది లక్ష్మి పాత్రధారిణికి ధారాళంగా వాచికంచెప్తూ అభినయంకూడా చెయ్యగలిగే ట్రైనింగ్ మరికొంతకావాలి. ఈకేంద్రం ప్రసారలోపాలను సవరించుకోలేకపోతోంది. నాటకం జరుగుతున్నంతసేపూ స్విచ్‌లతో Meddle అవుతునే ఉంటారు ఎందుకో?

జూన్ 8 ఆలిండియా రేడియో రజితోత్సవం. అరె ఇంతేనా మన (ఆల్ ఇండియా) రేడియో పుట్టి 25 ఏళ్ళేనాఐంది! ఇది శతవార్షికోత్సవం కాకపోయినా కనీసం స్వర్ణోత్సవమైనా అయుండాలి అనిపిస్తుంది. మన రేడియో (ఇంత స్వల్పకాలంలో) సాధించినదాన్నిబట్టిచూస్తే బ్రిటిష్‌బ్రాడ్ కాస్టింగ్ కార్పొరేషన్‌వంటి స్వతంత్ర సంస్థగాకాని చాలా దేశాలలోని వ్యాపార రేడియో కేంద్రాలవలెగాని దీన్ని రూపొందించక ప్రభుత్వ యాజమాన్యం క్రింద ఉంచినా స్వతంత్ర, వ్యాపార సంస్థల మంచినే ఇందు ప్రతిబింబించడానికి ప్రయత్నం జరిగింది చాలవరకు ఈవిషయంలో ఇది సఫలీకృతమైందని కూడా చెప్పవచ్చు అనేక తరహాలవారికి అనేక విధాలైన కార్యక్రమాలనందివ్వడంలోనేమి వాటిలో నిఖార్సైన మంచి (ముఖ్యంగా వినోద కార్యక్రమాలలో) వాటిని ఎన్నుకోడంలోనేమి కొన్ని పొరబాట్లు లోటుపాట్లు జరిగిఉండవచ్చు. అంతమాత్రాన సంస్థయొక్క ఉపయోగాన్ని ప్రశ్నించడంగాని శంకించడంగాని పొరబాటు. సాధ్యమైనంతవరకు ఆయా రంగాలలో నిగ్గులు తేలినవారినే నిర్మాతలుగా నియమించటం జరుగుతోంది. వారిని ఈ సంస్థ ఎలా ఉపయోగించుకుంటోందని గాని వారు ఈ సంస్థకు ఎలా ఉపయోగపడుతున్నారనిగాని ఆలోచించి వారినుంచి అత్యుత్కృష్టమైనదాన్నిపొందడానికి తన్మూలంగా శ్రోతల నానందపరచడానికి ప్రయత్నించడానికి అధికారులు అలవాటుపడాలి. రకరకాల కార్యక్రమాలు ఊహించి రచించుకుని నిర్వహించడంలో నిలయ విద్వాంసులు అనేక సత్ఫలితాలను సాధించారు, వివిధ భారతీయ భాషలలోని ఉత్తమ సాహిత్యరీతులను అన్ని భాషలవారికీ పరిచయం చెయ్యడానికి చక్కని కృషి జరిగింది. లోపాలెన్నిఉన్నా (వాట్ని ఈ సందర్భంలో ప్రస్తావించటం తగదు) మొత్తంమీద ఆకాశవాణి సేవ గణనీయం. ఈ శుభసమయంలో ఈ సంస్థలో పనిచేసే వారందరికీ శుభాకాంక్ష లందజేస్తూ వీరి కృషికి అభినందిస్తున్నాను.

జూన్ 9 రాత్రి శ్రీ వింజమూరి శివరామారావు కూర్చిన (శ్రీనాథకవి పద్యాలతో) నాటిక కనకాభిషేకం బాగుంది. డిండిమభట్టు గొంతులో అసహనం, అహంకారంకు బదులు సహనం మార్దవం ధ్వనించింది.

జూన్ 10 రాత్రి హైదరాబాద్ కేంద్రం నుంచి సహజానందగారు వ్రాసిన వరూధిని ఏకపాత్రాభినయాన్ని కె. శారదా కుమారిగారు చక్కగా వినిపించారు.

ఆదివారాలలో భక్తిరంజని కార్యక్రమంలో క్రైస్తవగీతాలు వినిపించాల్సిందని ఒకశ్రోతచేసిన ప్రార్థనకు ఆలిండియా రేడియో (భక్తిరంజని) లో మత ప్రసక్తి లేదనీ, నిర్వికారుడూ నిరామయుడూ అయిన భగవంతుని కీర్తనలను సంగీత ప్రాధాన్యం చూచుకొని వినిపిస్తున్నామనీ మొదలైన వేదాంతం చెప్పుకు వచ్చారు. ఉభయ కుశలోపరి (11-6-61) లో, ఈ విధంగా సరిపెట్టుకుంటే ఏదిముటుకు ఏం అవుతుంది! ముస్లింలీగు, హిందువుల సంఘం అని క్రిస్టోఫర్ సంస్థ కేవలం పతనమైపోతున్న హిందువుల నుద్ధరించడానికే పుట్టిందనీ చెబితేమటుకు కాదనగలమా? "ఓరామ నీ నామమేమి రుచిరా" అనేది మతప్రసక్తిలేనిపాట అయినప్పుడు!

జూన్ 13 రాత్రి 9–30 కు ప్రకటించిన కార్యక్రమం నమ్మిన బంటు సంక్షిప్త శబ్దచిత్రానికి బదులు శెభాష్ రాముడు ప్రసారమైంది. ఇలా ఎందుకు జరిగిందో శ్రోతలచెవిని ఓ చిన్న ముక్క వెయ్యడానికి వెనుదీసారు. బహుశా ఇలాటి విషయాలు చెప్పకూడదేమో! పోనీ భలానా దానికి బదులు భలానాది వింటున్నారు అనన్నా చెబితే కొంత తృప్తిగా ఉండేది.

జూన్ 14 రాత్రి అట్లూరి పిచ్చేశ్వరరావుగారు వ్రాసిన వింత ప్రక్రియ అనే నాటిక శుభగారి నిర్వహణలో మద్రాసు కేంద్రం నుంచి ప్రసారం అయింది. మనిషి మృత్యుంజయుడై చిరంజీవిగా

(తరువాయి 25 వ పేజీలో)

## ఆ కా శ వా ణి

(18 వ పేజీ తరువాయి)

నునాలని అనేకవిధాల ప్రయత్నిస్తున్నాడు. ఎంతో కాలంనుంచీ. వాటిల్లోది ఇదో పక్రియ. వింతది; నాటిక బాగుంది.

జూన్ 16 రాత్రి పరిచిత సంగీత నాటిక హైదరాబాదు కేంద్రంనుంచి ప్రసారమైంది. వినసొంపుగా ఉంది.

జూన్ 17 రాత్రి ఆంధ్రశ్రీ "గండపెండేరం" విజయవాడనుంచి ప్రసారమైంది. శ్రీ వింజమూరి శివరామారావు రచన, శ్రీ బందా కనకలింగేశ్వరరావు నిర్వహణ. శ్రీయుతులు కందుకూరి చిరంజీవిరావు, బందా కనకలింగేశ్వరరావు వగైరా సుమారు పది పదిహేను మంది నటులు పాల్గొన్న పద్యగద్యాత్మకమైన ఈ పదిహేను నిముషాల నాటికలో నాటకీయత లోపించింది.

జూన్ 18 మధ్యాహ్నం మూడు గంటలకు లోగడ నాటకోత్సవాలలో ప్రదర్శించిన ప్రతాపరుద్రియం రికార్డు వినిపించారు. విజయవాడ కేంద్రంవారు. ఆనాడు ఆనాటకం జరుగుతుంటే వినిపించిన రికార్డుకూ దీనికీ కొంత తేడా ఉన్నట్టుంది. ఇది ప్రదర్శన తాలూకు రికార్డు గనక అక్కడక్కడ ప్రాంప్టింగు కూడా వినిపించింది. నాటకం కూర్చుకోవడంలో వెనకవి ముందుకీ ముందువి వెనక్కీ జరిగాయి. అక్కడ్తో స్థలకాల నిర్ణయాలో కొంత తికమక ఏర్పడింది. ఉదా :- యుగంధరులవారు కచ్చేరీ చాలినంతనే ప్రతిజ్ఞవగైరాలు చేసేసి ఢిల్లీసుల్తాన్ మూడే నెల్లాకు పట్టుకు పోతాన్ (బహుశా ఓరుగల్లులోనే) అనేస్తారు. తర్వాత వేదం వారు రాసిన కచ్చేరీ సీను కొనసాగుతుంది. తర్వాత ఢిల్లీపురవీధి, తరవాత మళ్ళీ పేరిగాడి దర్బారు, జరుగుతాయి. ఇందువల్ల కంటిన్యుటీ చెడింది; కథ దెబ్బతింది. నాటకం మటుకు రక్తికట్టింది.

అదే రాత్రి 9-45 కు కీ॥ శే॥ వేదం వెంకటరాయశాస్త్రి విరచిత బొబ్బిలి నాటకంలోని ఒక ఘట్టం మల్లమ్మ అప్పగింతలు అనే పేరుతో విజయవాడ కేంద్రం నుంచి ప్రసారం చేశారు. శ్రీమతి పూర్ణిమ మల్లమ్మ పాత్ర నటించారు. బాగుంది.

—o—

## మ న న టు లు

( 17వ పేజీ తరువాయి)

హరిశ్చంద్ర. నాటకంలో హరిశ్చంద్ర వేషాన్ని తాను ధరించి, శివశ్రీ నాట్యమండలిని యేర్పరచి, అనేకమంది నటులను చేరదీసి, చక్కని శిక్షణ నిచ్చి వరుసగా అనంతపురం, కర్నూలు, బళ్లారి, కడప జిల్లాలలో అనేక నాటక ప్రదర్శనల నిచ్చి మైసూరుస్టేటు, మదరాసు ప్రాంతంలో కూడా అదే నాటకాన్ని ప్రదర్శించారు. హరిశ్చంద్ర పాత్రను అనుభవంలో మెరుగులుదిద్ది యిటీవల బందరులో ప్రదర్శించి పెద్దల మన్ననలను, పత్రికా ప్రశంసలను అందుకున్నారు.

అయితే, అవధులులేని కళా రంగమున అలవరచుకోవలసిన అభ్యాసములు చాలా వున్నాయి. పౌరాణిక జానపదాలలో అనుభవజ్ఞుల సలహా సహకార సంపత్తిని అందుకోవడం సముచితమని పెద్దల సలహాలను స్వీకరించి పాటిస్తున్నారు కనుక "హరిశ్చంద్రుడు"గా ఆంధ్ర నాటక రంగమున నూతన అధ్యాయమును ప్రారంభిస్తారని మనం ఆశిద్దాం!

—విడియాల

## కీ॥ శే॥ ఖాసాసుబ్బారావు

(4వ పేజీ తరువాయి)

ప్రభుత్వం విధానాల్లో ఏవి ప్రజోపయోగ కారులో ఏవి కావో తేల్చి రాగద్వేషాల కతీతంగా పాఠకులకు అందచేసే విమర్శకులు కరువవుతున్నారు. దాదాపు మూడునెలల క్రితం కోటంరాజు రామారావుగారు మొన్న సుబ్బారావుగార్లు మరణించడంలో నిర్భయంగా విమర్శించేవారు దాదాపు కరువయ్యారు. నిర్భయం నిష్పక్షపాతమైన విమర్శలు అవసరమైన ఈ రోజుల్లో సుబ్బారావుగారు పరమపదించడం వారి కుటుంబానికే కాదు, రాజాజీకేకాదు, దేశానికే తీరని నష్టం.

---

Proceedings of the Director of Public Instruction, Andhra Pradesh, Hyderabad.

R. C. No. 620
M/59 dated 3-12-'59

The following journal is commended for use in all the libraries of High Schools and Public libraries in the state.

Name :- C H U K K A N I

Name of the author - Kanchi Vasudeva Rao.

Copies can be had from the Editor, Chukkani, Telugu fortnightly, Masulipatam.

(Sd.) K. Rghava Reddy.
for Director of Public Instucton.



2

Source: Press Academy Website, Chukkani, July 1961

Disclaimer: This topic/article/write-up has been posted here to increase the availability of some rare, forgotten and precious material for appreciation by a wider audience and with no intention what so ever of copy right violation. Request for removal of any copyrighted material, by the owner, will be promptly complied with.

Maganti Vamsi Mohan

http://www.maganti.org/